# జనపదం

JANAPADHAM

హైదరాబాద్ | సోమవారం 26 ఆగస్టు 2024 | సంచిక: 1 సంపుటి: 80

తెలుగు దినపత్రిక


శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు...





# శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు

......జనపదం మేనేజ్‌మెంట్

# జనపదం
J A N A P A D H A M

హైదరాబాద్ | సోమవారం 26 ఆగస్టు 2024 | సంచిక: 1 సంపుటి: 80

తెలుగు దినపత్రిక


## వైద్యం ఆలస్యం.. మృత శిశువు జననం..

### నల్లగొండ ఆస్పత్రిలో మరో దారుణం..




- గతంలో కుర్చీలో డెలివరీపై ప్రభుత్వ సీరియస్..
- వైద్యులకు, సిబ్బందికి సంజాయిషీ నోటీసు
- మూకుమ్మడి సెలవుల్లో వైద్యులు
- వెరసి మరో దారుణ ఘటన..

3



## ఆయియే మోదీజీ..

- పాకిస్తాన్ రావాలని ప్రధానికి ఆహ్వానం..
- సీహెచ్‌జీ సదస్సుకు పిలుపు..
- అక్టోబర్ 15, 16 తేదీల్లో సమావేశం

3



## కాల్పుల కలకలం..

- అమెరికాలో తెలుగు వైద్యుడిపై దుండగుల దాడి..
- కాల్పుల్లో అక్కడికక్కడే డాక్టర్ మృతి..
- ఎస్వీలో విద్యనభ్యసించిన రమేష్ బాబు..
- ఘటనతో స్వగ్రామంలో విషాదం.. - 3లో



## చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్

పాకిస్తాన్ పై టెస్ట్‌లో తొలివిజయం

4



# హైడ్రా.. హడల్..

## నేతలవే నేలమట్టం..

### టార్గెట్ అపోజిషన్... 18 చోట్ల కూల్చివేతలు..

### 43 ఎకరాల స్థలాన్ని కాపాడిన కమిషన్

### వీఐపీలు, రియల్ ఎస్టేట్ కబ్జాలపై స్పెషల్ ఫోకస్..

**స్వీకరించిన వారు పట్టికుని, అప్పగించిన వారు వదిలేస్తే పనిలో ఉండే మజాయే వేరు. చూసేవారు సైలెంట్ గా ఉన్నప్పుడే చేసేవారు అది పూర్తిగా తమదిగా భావించి భుజాలపైకి ఎత్తుకుని తామేంటో నిరూపించుకుంటారు. చేతులకు కల్పించిన పనిని.., స్వేచ్ఛనిచ్చిన ఆలోచనలను పూర్తిస్థాయిలో వినియోగిస్తారు. అలాంటి వాతావరణంలోనే అనుకున్నది జరుగుతుంది., చూడాలనుకున్నవి కళ్లముందు సాక్షీభూతమవుతాయి. ఇప్పుడు రాష్ట్రంలో ప్రకంపనలు రేపుతున్న హైడ్రా పనితీరే అందుకు నిదర్శనం. రాష్ట్ర సర్కార్ కమిషనర్ కు బాధ్యతలు అప్పగించి కనీసం నెల రోజులు కూడా కాకముందే తానేంటో ప్రత్యక్షంగా చూపించారు.., అప్పగించిన పనిలో క్లారిటీ మిస్ కాకుండా అనుకున్నది చేస్తూ వెళ్తున్నారు. ఒత్తిళ్లు లేకపోతే ఏదైనా చేయగలమని రంగనాథ్ అండ్ టీం నిరూపిస్తుండగా, ఆదివారం సీఎం రేవంత్ కు అప్పగించిన నివేదికే దానికి సాక్షంగా నిలుస్తున్నది. ఏదిఏమైనా గగ్గోలు పెడుతున్న పెద్దలు, గంభీరంగా నవ్వుతున్న చెరువులే హైడ్రా ప్రకంపనల తాకిడికి ప్రత్యక్ష కొలమానాలు.**

**జనపదం, బ్యూరో**

దటీజ్ హైడ్రా.. ముందుకెళ్లడమే తప్ప వెనక్కి తిరిగి చూసేది ఉండదు. మొండిగా సాగడమే తప్ప ముందువెనక ఆలోచించేది ఉండదు. తన పర భేదముండదు., చిన్నాపెద్దా స్థాయిల పట్టింపు అంతకన్నా లేదు. సర్కార్ భూమినా., ప్రజలకు అన్యాయం జరుగుతున్న విషయమా.. అంతే దాని భరతం పట్టడమే., నిబంధనలు అతిక్రమించారా.., అక్రమంగా చరబట్టారా.. ఇక అంతే తిరిగి లాగేయడమే. పట్టుమని నెల రోజులు కూడా కాకుండానే చేసిన పనులే హైడ్రా తీరేంటో చూపుతుండగా, గగ్గోలు పెడుతున్న నోళ్లే దాని దూకుడు బాధ ఎలా ఉందో తెలియజెప్పుతున్నది.

**నెలరోజులు.. నేలమట్టాలు..**

నెల రోజులుగా హైదరాబాద్ లో నేల మట్టాల పర్వం కొనసాగుతున్నది. హైడ్రా కమిషనర్ గా రంగనాథ్ బాధ్యతల స్వీకరణ తర్వాత ఆక్రమించుకుని కులుకుతున్న బడా బాబుల కూసాలు కదులుతున్నాయి. చెరువు శిఖం, ఫుల్ ట్యాంక్ లెవల్, బఫర్ జోన్ల లో ఆకాశాలను తాకే కట్టడాలు, మరీ ముఖ్యంగా ఫామ్ హౌజుల పేరిటా ఎకరాల మేర చెరువుల భూములను హస్తగతం చేసుకున్న స్థలాలను బలవంతుల చెర నుంచి స్వేచ్ఛావాయువులను పీల్చుకుంటున్నాయి. ప్రకృతిని వశం చేసుకోవాలని డబ్బుతో అత్యాశకు పోయిన వారందరిని నేలకు దింపేందుకు హైడ్రా దూకుడుగా ముందుకెళ్తున్నది. దీంతో మహానగరంలో ఎక్కడ చూసిన ఆ ముచ్చటే, ఎవరిని కదిపినా దాని తాలూకు చర్చే.

**18 చోట్ల కూల్చివేతలు..**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ కట్టడాల సంగతి తేల్చడానికి ఏర్పాటు చేసిన హైడ్రా విశ్వరూపం చూపుతున్నది. ఎవరినీ వదలకుండా ఉక్కుపాదం మోపుతున్నది. తుమ్మిడి కుంటు చెరువును ఆక్రమించిన నాగార్జున ఎన్ కన్వెన్షన్ ను శనివారం నేలమట్టం కావడంతో అంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మొన్న జన్వాడ ఫామ్ హౌజ్, దానికి ముందు పలు చెరువుల పరిసరాల్లోని ఆక్రమణల కూల్చివేతలు ......(తరువాయి 2లో)



## ఎవర్నీ వదలం..

- ఆక్రమించిన వారి అంతు తేలుస్తాం..
- ధర్మం గెలవాలంటే యుద్ధం చేయాల్సిందే..
- గీత బోధనప్రకారమే కాంగ్రెస్ పాలన..
- గోవిందుడి మాటలే స్ఫూర్తి..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఘనంగా హరేకృష్ణ హెరిటేజ్ టవర్ శంకుస్థాపన

**జనపదం, హైదరాబాద్ :**

గీతే స్ఫూర్తి, శ్రీకృష్ణుడే మార్గదర్శి అని, జనహితం కోసం, భవిష్యత్ తరాల మేలు కోసం హైడ్రా ద్వారా చెరువుల పరిరక్షణను బాధ్యతలా చేపట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావు లేదని, లేక్ సిటీగా వర్ధిల్లిన హైదరాబాద్ నగరానికి పూర్వ వైభవం తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు. కోకాపేటలో 430 అడుగుల ఎత్తుతో వైభవోపేతంగా నిర్మితం కానున్న హరే కృష్ణ హెరిటేజ్ టవర్ భవనానికి ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశారు. అనంతశేష స్థాపన పూజలో ముఖ్యమంత్రి తో పాటు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పలువురు ప్రజాప్రతినిధులు, హరే కృష్ణ ఉద్యమ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రకృతి వనరులను కాపాడుకోకుంటే అనర్థాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని, భవిష్యత్ తరాల మనుగడ ......(తరువాయి 3లో)



## ప్రతిపక్షంపై ప్రతీకారం..

- హైడ్రా పేరుతో రాజకీయ కుట్ర
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే టార్గెట్
- పల్లా విద్యాసంస్థలకు అన్ని అనుమతులున్నాయి..
- కాంగ్రెస్ సర్కార్ కు ప్రజారోగ్యంపై పట్టింపేది..?
- రుణమాఫీపై మంత్రులది తలా ఓ మాట..
- మాజీ మంత్రి హరీష్ రావు

**జనపదం, హైదరాబాద్**

తెలంగాణ లోని రేవంత్ సర్కారు డైవర్షన్ రాజకీయాలకు తెరలేపిందని, హైడ్రా పేరుతో రాష్ట్రంలో రాజకీయ కుట్రలకు తెరలేపారని బీఆర్ ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. హైడ్రా పేరుతో సీఎం రేవంత్ ప్రభుత్వం ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టేలా రాజకీయాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో రాత్రికి రాత్రే కూల్చివేతలు చేస్తున్నారని, మానసికంగా దెబ్బతీయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై అక్రమంగా ఆరు కేసులు పెట్టారని, రాష్ట్రంలోని అన్ని ఇంజినీరింగ్ కాలేజీలకు సీట్లు పెంచారు కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ......(తరువాయి 2లో)



## నాగార్జున సొక్కంపూసేం కాదు..

అంతకక్కుర్తి అవసరమా..?

సినిమాల్లోనే హీరో..

- బయట డైలాగులు చెబితే కుదరదు..
- ఎన్ కన్వెన్షన్ తో సంపాదించిదంతా కక్కాలి
- వెంటనే క్షమాపణ చెప్పాలి..
- మల్లారెడ్డి, పల్లా కబ్జాకోరులు
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

2

## వాస్తవం కంటే ఊహలెక్కువున్నాయ్..

- ఎన్ కన్వెన్షన్ నిర్మించిన స్థలం పట్టా భూమి..
- ఒక్క సెంట్ భూమి కూడా ఆక్రమించలే..
- న్యాయస్థానం తీర్పునకు కట్టుబడి ఉంటా
- నటుడు అక్కినేని నాగార్జున

2



# స్కామేంది స్కీమేంది?

## దారి మళ్లిన రూ.180 కోట్లు...

- రెండు రాష్ట్రాల కాంగ్రెస్ నేతల మధ్య రహస్య ఒప్పందం..
- స్వయంగా కర్ణాటక సీఎం చెప్పినా పట్టింపేది..?
- అకౌంట్ల వివరాలు బయటపెట్టాలి..
- నిజాలు తేల్చడానికి రేవంత్ మోకాలడ్డేందుకో...?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..
- కర్ణాటక వాల్మీకి స్కాంపై సూటి ప్రశ్నలు..



**జనపదం, బ్యూరో :**

'కర్ణాటక వాల్మీకి స్కాం తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి కూడా ముచ్చెమటలు పట్టిస్తున్నది. ఇక్కడి సీఎం రేవంత్ మీడియాను మ్యానేజ్ చేస్తూ విషయాలు బయటకు రాకుండా ఆపుతున్నారు. ఆ మబ్బులు కూడా నాలుగైదు రోజుల్లో వీడిపోయాయి. గవర్నమెంట్ సొమ్ము అక్రమంగా ఎటువంటి కారణం లేకుండా ఎంపీ ఎన్నికలక ముందు రూ. 180 కోట్లు దారి మళ్లించారు. వాల్మీకి స్కాంలో డబ్బులు దారిమళ్లినట్లు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య అసెంబ్లీ సాక్షిగా ఒప్పుకున్నారు. అయినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఈ విషయమై కేంద్రం మౌనం వెనుక అర్థం ఏంటి' అని బీఆర్ఎస్ పార్టీ యూట్యూబ్ ఛానెల్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడారు..

**కదులుతన్న డొంక**


కర్ణాటకలో వాల్మీకి స్కామ్ తీగ లాగితే డొంకంతా తెలంగాణ కాంగ్రెస్ నేతల వైపు కదులుతోందని కేటీఆర్ అన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో తెలంగాణలోని కీలకమైన కాంగ్రెస్ నేతల హస్తం ఉన్నట్లు ఆధారాలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. సరిగ్గా పార్లమెంట్ ఎన్నికలకు ముందు దాదాపు రూ. 180 కోట్లు ప్రభుత్వ సొమ్ము, ప్రభుత్వ అకౌంట్ల నుంచి ఏ కారణం లేకుండా అక్రమంగా దారి మళ్లిందన్నారు. ఈ సొమ్ము అంతా ఎవరికీ ఖాతాలోకి బదిలీ అయిందో ప్రజలకు తెలియాలని, అందులో రూ. 45 కోట్లు హైదరాబాద్ లోని 9 బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారన, ఆ బ్యాంక్ ఖాతాలు ఎవరివో తేల్చాలని ......(తరువాయి 3లో)

# రూటే సపరేట్..

## రంగనాథా.. మజాకా..

### 25 రోజుల్లో.. 20 కూల్చివేతలు..

### సొంత ఆఫీసు.., సొంత పోలీస్ స్టేషన్..



**జనపదం, హైదరాబాద్:** సారు రూటే సపరేటు. ఎక్కడ పనిలో చేరినా మరుసటి రోజునుండే పరిస్థితులు మారాల్సిందే. లేదంటే పర్సన్స్ అక్కడ నుంచి మార్చివేయబడుతారు. కబ్జాదారుల గుండెల్లో నిద్రపోయే రంగనాథ్ సారంటే సామాన్యులకు దైవ సమానులు. పేదల పక్షపాతిగా వ్యవహరించే ఆయనకు పని అప్పగించాలేగానీ సంపూర్ణంగా చేసేవరకు విశ్రాంతితీసుకోరు. గతంలో బీఆర్ఎస్ సర్కార్ ఉన్నప్పుడు గ్రేటర్ వరంగల్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన రంగనాథ్ అక్రమార్కుల పాలిట సింహ స్వప్నమయ్యారు. వరంగల్ లో పేరుకుపోయిన భూసమస్యలపై ప్రత్యేక నిఘా పెట్టారు. నిబంధనలు అతిక్రమించిన బడాబాబుల విషయంలో కల్కి అవతారం ఎత్తి చీల్చిచెండాడు. స్వయంగా అప్పటి చీఫ్ విప్ దాస్యం వినయ్ ......(తరువాయి 2లో)

## తెలంగాణలో ఇక టీడీపీ శకం

- ఆన్ లైన్ సభ్యత్వాలు..
- త్వరలో కొత్త కమిటీలు..
- పార్టీ బలోపేతానికి బాబు కసరత్తు..
- రెండు రాష్ట్రాల్లో ఒకే తరహాలో కమిటీల ఏర్పాటు..

2



## ఇద్దరు ఆటో డ్రైవర్లు..

## రూ.175 కోట్లు దోచేశారు..!




- హైదరాబాద్ లో భారీ సైబర్ క్రైమ్
- పేదల పేరిట ఆరు ఖాతాలు
- రెండేళ్లలో భారీగా లావాదేవీలు
- హవాలా మార్గంలో మళ్లింపు
- షంషీర్‌గంజ్ ఎస్‌బీఐలో బాగోతం
- అధికారుల ఫిర్యాదుతో పోలీసుల దర్యాప్తు -2లో

# ఇద్దరు ఆటో డ్రైవర్లు.. రూ.175 కోట్లు దోచేశారు..!

- హైదరాబాద్‌లో భారీ సైబర్ క్రైమ్
- పేదల పేరిట ఆరు ఖాతాలు
- రెండేళ్లలో భారీగా లావాదేవీలు
- హవాలా మార్గంలో మళ్లింపు
- షంషీర్‌గంజ్ ఎస్‌బీఐలో బాగోతం
- అధికారుల ఫిర్యాదుతో పోలీసుల దర్యాప్తు
- ఇద్దరు నిందితుల అరెస్టు, రిమాండ్



**జనపదం, క్రైం బ్యూరో:** సైబర్ కేటుగాళ్లు హైదరాబాద్‌లోని పంజా విసిరారు. ఏకంగా రూ.175 కోట్లు కాజేశారు. నగరంలో ఎస్‌బీఐ బ్యాంక్‌లో భారీ కుంభకోణానికి పాల్పడిన ఇద్దరు నిందితులను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులిద్దరూ.. ఆరుగురు పేరిట నకిలీ బ్యాంక్ ఖాతాలు తెరిచి రూ.175 కోట్ల కుంభకోణానికి పాల్పడినట్లు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు గుర్తించారు. హైదరాబాద్ పాతబస్తీలోని షంషీర్‌గంజ్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో ఆరు ఖాతాల్లో నగదు లావాదేవీలపై అనుమానంతో బ్యాంక్ అధికారులు ఫిర్యాదు చేశారు. విచారణలో భాగంగా నకిలీ ఖాతాల్లో అనతికాలంలోనే భారీగా లావాదేవీలు జరిగినట్లు- సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. నిందితులు పేదల పేరుతో ఖాతాలు తెరిచి సైబర్ నేరాలకు పాల్పడ్డారని, వివిధ బ్యాంకుల ఖాతాదారుల నుంచి పెద్ద ఎత్తున నకిలీ బ్యాంకు ఖాతాలకు నగదు జమైనట్లు పోలీసుల విచారణలో తేలింది. నిందితులు నగదును క్రిప్టో కరెన్సీ ద్వారా దుబాయ్, కాంబోడియా తదితర దేశాలకు తరలించినట్లు పోలీసులు కీలక ఆధారాలు సేకరించారు. ఇందులో పాల్గొన్న ఇద్దరు ఆటో డ్రైవర్లు మహమ్మద్ షూబ్ తౌకీర్, మహమూద్ బిన్ అహ్మద్ బవాజీర్‌ని ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. సైబర్ నేరగాళ్లకు సహకరించిన ఇరువురి నుంచి రూ.175 కోట్ల లావాదేవీలను పోలీసులు గుర్తించారు. ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితులు పాతబస్తీలోని ఎస్బీఐలో 6 బ్యాంక్ అకౌంట్లను వేర్వేరు పేర్లపై తీసుకున్నారు. నిందితులు అమాయకుల పేర్లతో అకౌంట్లు తెరిచి సైబర్ నేరాలకు పాల్పడ్డారని, వివిధ బ్యాంకుల ఖాతాదారుల నుంచి పెద్ద ఎత్తున నకిలీ బ్యాంకు ఖాతాలకు నగదు జమ అయినట్లు గుర్తించారు. బ్యాంక్ నుంచి డబ్బులు డ్రా చేసి హవాలా ద్వారా విదేశాలకు తరలించారు. హవాలా, మనీలాండరింగ్ ద్వారా ఈ లావాదేవీలు జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. బ్యాంకు ఖాతాలు తెరవడంలో అవసరమైన అన్ని పత్రాలను సిద్ధం చేయడంలో షోయిబ్ కీలక పాత్ర పోషించినట్లు సైబర్ క్రైమ్ పోలీసులు నిర్ధారించారు. ఖాతాలు తెరిచిన తర్వాత, చెక్కులపై ఖాతాదారుల సంతకాలు చేయించి తన సహచరులలో ఒకరి కస్టడీలో ఉంచినట్లు తేలింది. కాగా ఇందులో కొంత డబ్బును క్రిప్టో కరెన్సీ ద్వారా దుబాయ్‌కి పంపించారని, ఈకేసులో ప్రధాన నిందితుడి ఆదేశాలను అనుసరించి సహచరులు డబ్బును విత్‌డ్రా చేసినట్లు పోలీసులు గుర్తించారు.అయితే పథకం ప్రకారం నిరుపేదలను ఎంచుకుని వారి పేరిట బ్యాంక్ ఖాతాలను తెరిచేందుకు ఒప్పించి వారికి కమీషన్ ఆశ చూపించారు. 600 కంపెనీలకు అకౌంట్లను లింక్ చేసిన సైబర్ నేరగాళ్లు హైదరాబాద్ నుంచి దుబాయి, ఇండోనేసియా, కంబోడియాలకు డబ్బులు బదిలీ చేశారని, క్రిప్టో కరెన్సీ ద్వారా ఇది జరిగిందని దర్యాప్తులో తేలింది. సైబర్ నేరస్థుల వెనక చైనా సైబరాసురుల హస్తం ఉందని పోలీసులు గుర్తించారు. ఘటనపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.



## తెలుగు అద్భుతం..

- అందరికీ తెలుగు భాషా దినోత్సవం శుభాకాంక్షలు
- ప్రధాని నరేంద్ర మోడీ

**జనపదం, ఢిల్లీ:** తెలుగు అద్భుతమైన భాష అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఈ నెల 29వ తేదీన తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రధాని తెలుగు ప్రజలకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం మన్ కీ బాత్ 113వ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడారు. 'తెలుగు నిజంగా అద్భుతమైన భాష. ప్రపంచవ్యాప్తంగా తెలుగు మాట్లాడే వారందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు' అని ప్రధాని అన్నారు. యువత పెద్ద సంఖ్యలో రాజకీయాల్లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారని మోడీ తెలిపారు. వారికి సరైన అవకాశం, మార్గదర్శకత్వం కావాల్సి ఉందన్నారు. కుటుంబ రాజకీయాలు నూతన ప్రతిభను అణచివేస్తాయని వ్యాఖ్యానించారు. ఎలాంటి నేపథ్యం లేని లక్షమంది యువత రాజకీయాల్లోకి రావాలని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇచ్చిన పిలుపునకు విస్తృత స్పందన వచ్చిందన్నారు.

## ప్రతిపక్షంపై ప్రతీకారం..

(మొదటిపేజీ తరువాయి) కాలేజీలకు మాత్రం సీట్లు తగ్గించారని వెల్లడించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయంగా ఇబ్బంది పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదన్నారు. చీమకు కూడా హాని చేయని కుటుంబం పల్లా రాజేశ్వర్‌రెడ్డిదని, నోటీసులు ఇచ్చిన తర్వాత తప్పుంటే కూలగొట్టాలన్నారు. రాజకీయంగా పల్లాను ఎదుర్కోలేక ఆర్థికంగా దెబ్బ కొట్టాలని చూస్తున్నారని, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో పల్లా భూములు లేవని ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు నివేదికలు ఇచ్చాయని, జిల్లా కలెక్టర్ కూడా ఎన్‌వోసీ జారీచేశారని, హెచ్ఎండీఏ అనుమతితోనే కాలేజీ నిర్మాణం చేశారని, రికార్డులు పరిశీలించిన తర్వాత చర్యలు తీసుకోవాలని సూచించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి కాలేజీ లు ఒక్క ఇంచు ప్రభుత్వ భూమిలో ఉంటే చెప్పాలని, అలా అయితే 24గంటల్లో ఆయనే తొలగిస్తారని హరీష్ స్పష్టం చేశారు. కొంతమంది ఎమ్మెల్యేలను టార్గెట్ పెట్టుకొని కండువా కప్పుకోవాలని, లేకుంటే మిమ్మల్ని ఇబ్బంది పెడతామని, మీ మీద అక్రమ కేసులు పెడతాం, మీ ఆస్తులు కూల్చేస్తాం అనే ధోరణితో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. పఠాన్ చేరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మీద అక్రమ మైనింగ్ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారని, 300 కోట్ల ఫైన్ కట్టాలి అని నోటీసులు ఇచ్చారని, ఇప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరగానే అన్ని మర్చిపోయారని, కేసులు కూడా అటకెక్కాయని గుర్తుచేశారు.

### ప్రజారోగ్యంపై పట్టింపేది..?

ప్రతి ఇంట్లో ఒకరిద్దరు జ్వరంతో బాధపడుతున్నారని, విష జ్వరాలపై పత్రికల్లో పతాకశీర్షికన వార్తలు వస్తున్నాయని, పిట్టల్లాగా చనిపోతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డెంగ్యూ కేసులు 36 శాతం పెరిగాయని, డెంగ్యూ పై ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క సమీక్ష కూడా చేయలేదని చెప్పారు. ప్రభుత్వ దవాఖానల్లో మందులు లేవని, ప్రజారోగ్యం కంటే ఏదైనా ముఖ్యమైనది ఉన్నదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని, దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ పరిస్థితి ఉందని , డెంగ్యూపై సమీక్ష చేయకుండా.. విపక్షాలపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, అడ్డగోలు హామీలు ఇచ్చి..నెరవేర్చలేక బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. పరిపాలనంతా ఆగమాగం చేశారని, పంచాయతీ సెక్రెటరీలు మాస్ లీవ్ పెట్టాలని నిర్ణయం తీసుకుంటున్నరని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు డీఏలు ఇవ్వలేదని, గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపిణీ అటకెక్కిందన్నారు. సమస్యల వలయంలో రాష్ట్రం ఉంటే.. రేవంత్ సర్కారు రాజకీయ కుట్రలకే పరిమితమవుతున్నారని ఆరోపించారు.

### రుణమాఫీపై తలో మాట..



రుణమాఫీ పేరుతో మంత్రులు రోజుకో మాట మాట్లాడుతున్నారని హరీష్ రావు అన్నారు. సాంకేతికకారణాల పేరుతో మంత్రులు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీపై పెట్టిన గడువలన్నీ జోక్ అయ్యాయని ఎద్దేవాచేశారు. ప్లానింగ్ లేక కుంటిసాకులు చెబుతున్నారని వెల్లడించారు. ఆర్మూర్‌లో రైతులు భారీ ధర్నా చేపట్టారని, తక్షణమే రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అప్పుల విషయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారని, అప్పుల విషయంలో ఒక్కో మంత్రి ఒక్కో రకంగా మాట్లాడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ఆస్తుల కల్పన చేశామని, అన్ని వర్గాల వారికి సంక్షేమాన్ని అందించామన్నారు. రూ.72 వేల కోట్లు రైతుబంధు ఇచ్చామని గుర్తు చేశారు. అప్పుల పేర్లు చెప్పి తప్పించుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నని, అలవికాని హామీలు ఇచ్చి గత ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారన్నారు. ఎనిమిది నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.68 వేల కోట్లు అప్పులు చేసిందని, రేవంత్ రెడ్డికి అప్పుల గురించి మాట్లాడే హక్కుందా అని నిలదీశారు. రాష్ట్రం సమస్యల వలయంలో ఉంటే మీరు ఢిల్లీ ప్రయాణాలు చేస్తున్నారని, రాత్రికి రాత్రి వచ్చి ప్రతిపక్షాలపై దాడులు చేస్తామంటే ఊరుకోమని ఈ సందర్భంగా హరీష్ హెచ్చరించారు.

# అంతకక్కుర్తి ఎందుకు..?

- నాగార్జున సినిమాల్లోనే హీరో..
- బయట డైలాగులు చెబితే కుదరదు..
- సినిమాల్లో డబ్బులొస్తున్నా ఎందుకీ కబ్జా
- ఎన్ కన్వెన్షన్‌తో సంపాదించిదంతా కక్కాలి
- మల్లారెడ్డి, పల్లా కబ్జాకోరులు
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**జనపదం, హైదరాబాద్:** అక్రమ నిర్మాణాలపై సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. మాదాపూర్‌లో ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేసిన ప్రాంతాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. పేదలు గజం స్థలం ఆక్రమిస్తేనే అధికారులు నానా రాద్ధాంతం చేస్తారని పేర్కొన్నారు. నాగార్జున బిగ్ బాస్‌కే బాస్ అని, చెరువును ఆక్రమించుకుని కబ్జాలు చేశారని అన్నారు. ఆయనేం సత్య హరిశ్చంద్రుడు కాదని, ఎన్ కన్వెన్షన్ మీద రోజుకు రూ.లక్షల ఆదాయం వచ్చేదని తెలిపారు. ఆయనకు చాలా డబ్బులు ఉన్నాయని, ఇదంతా లెక్క కాదని అన్నారు. నాగార్జునకు ఎందుకింత కక్కుర్తి అంటూ నారాయణ మండిపడ్డారు. ఎన్ కన్వెన్షన్ మీద ఇన్నిరోజులూ సంపాదించింది వసూలు చేయాలని డిమాండ్ చేశారు. చెరువులు కబ్జా చేయడం వల్ల హైదరాబాద్ పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వర్షం పడితే చాలు నీళ్లు ఇళ్లలోకి వస్తున్నాయని అన్నారు.

### చెరువుల్లో కాలేజీలు కట్టారు

మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి చెరువులో కాలేజీలు కట్టారని, వారంతా కబ్జాకోరులని విమర్శించారు. అక్కడ ఫిరంగి నాలాను కబ్జా చేశారని ఆరోపించారు. చెరువులు, నాలాలు కబ్జా అయితే ఊర్లు మునిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నా రు. ఆరంభ శూరత్వం కాదని, ఎక్కడ కబ్జా జరిగినా ఖాళీ చేయించాలని, పెద్దలు కబ్జాలు చేసినా, దొంగ పట్టాలు పొందినా వారి ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. రాజకీయ కక్ష సాధింపు అవసరం లేదని, ఒకే పార్టీ, ఒకే వర్గం మీద కక్ష సాధింపు మంచిది కాదన్నారు. ఎవరు ఆక్రమించినా వారిపై హైడ్రా కూల్చివేతలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కూల్చివేతలు ఇలాగే కొనసాగాలని తెలిపారు. ఎంఐఎం పార్టీ వారివి కూడా తొలగించాలని అన్నారు. అక్రమ నిర్మాణాలకు అనుమతిచ్చిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాము మొదటి నుంచి భూ సమస్యలపై పోరాటం చేస్తూనే ఉన్నామని నారాయణ అన్నారు.

### డైలాగులు చెప్పొద్దు..

"నాగార్జున బిగ్‌బాస్‌కే బాస్.. ఆయన దీనిని ఆక్రమించుకున్నారు. చెరువునే కబ్జా చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ తర్వాత నిర్మాణాలు చేయాలి. కానీ ఇక్కడ ఎఫ్‌టీఎల్ లోపే ఆక్రమించారు. రోజుకు 50 నుంచి 60 లక్షలు వస్తుండొచ్చు. టీఆర్ఎస్ ప్రభుత్వంలోకి రాకముందు.. అధికారంలోకి వస్తే దీనిని స్వాధీనం చేసుకుంటామని చెప్పింది. అధికారంలోకి వచ్చాక ఒక బుస కొట్టింది. రాత్రికి రాత్రి ఏమైందో కానీ సైలెంట్ అయ్యింది. రేవంత్ రెడ్డి వచ్చి దీనిని కూల్చివేశాడు. నాగార్జున పాపులర్ సినిమా నటుడు కావొచ్చు. ఆయనకు చాలా డబ్బులున్నాయి. సినిమాలు చేస్తే బాగా డబ్బులు వస్తాయి. మరీ ముఖ్యంగా బిగ్ బాస్ చేస్తే బాగా డబ్బులు వస్తాయి. ఇలాంటివి పడిపోయినా బిగ్ బాస్‌లో ఆ డబ్బులు వచ్చేస్తాయి. ఎందుకింత కక్కుర్తి. ఎఫ్‌టీఎల్ లోపల ఉంటే నేనే కూల్చేస్తానని ప్రగల్భాలు చెప్తున్నారు. సినిమా డైలాగులు ఇక్కడ పనికిరావు. ఒకడే కూర్చుని వందమందిని కొట్టడానికి ఇది సినిమా కాదు. ఇంకా బుకాయింపు ఎందుకు. నాగార్జున క్షమాపణ చెప్పాలి" అని సీపీఐ నారాయణ డిమాండ్ చేశారు.

## దటీజ్ హైడ్రా..

(మొదటిపేజీ తరువాయి) జరిగాయి. కాగా, ఇప్పటి వరకు హైడ్రా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చేపట్టిన కూల్చివేతల నివేదను సీఎం రేవంత్ రెడ్డికి కమిషనర్ ఆదివారం అందజేసింది. నివేదిక ప్రకారం 18 ప్రాంతాల్లో కూల్చివేతలు జరిపినట్టు తెలుస్తోంది.

### 43 ఎకరాల స్థలాన్ని కాపాడిన కమిషన్

నగరంలో స్థలాలను కబ్జా చేసిన ప్రముఖుల నుంచి లాక్కున్న చరిత్ర హైడ్రా సొంతమైంది. ఎన్ కన్వెన్షన్ ఉదంతానికి ముందే కావేరి సీడ్స్ యజమాని భాస్కర్ రావు, ప్రోకబడ్డీ ఓనర్ అనుపమ, పల్లం రాజు, సునీల్ రెడ్డిలకు చెందిన కట్టడాలు, అలాగే బీఆర్ఎస్ నేత రత్నాకర్ రాజుకు చెందిన నిర్మాణాలను నేలమట్టం చేసినట్టు నివేదికలో తెలియజేసింది. వీఐపీలే కాకుండా బంజారాహిల్స్, గాజుల రామారం, అమీర్ పేట్, లోటస్ పాండ్, మన్సూరాబాద్, బీజేఆర్ నగర్ లలో నిర్మాణాలను కూడా కూల్చేసినట్టు హైడ్రా ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో వివరించింది. మొత్తంగా నగర పరిధిలో సుమారు 43.94 ఎకరాల్లో చెరువులను కబ్జా చేసి నిర్మించిన కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చేశారు.

### వీఐపీలు, రియల్ ఎస్టేట్ కబ్జాలపై స్పెషల్ ఫోకస్..

మహానగరంలో చెరువులను చేబట్టింది రియల్ ఎస్టేట్ దారులు, వీఐపీలే అని స్పష్టంగా తెలడంతో హైడ్రా వారి వ్యవహారాలపై దృష్టి సారించింది. అక్రమంగా వెలసిన వెంచర్లు, అనుమతుల్లో చూపిన విషయాలు, అతిక్రమించి చేసిన ఏర్పాట్లపై నిఘా పెట్టింది. బడా బాబులుగా చెలమణి అవుతూ పలుకుబడిని అడ్డం పెట్టుకుని సాగించిన దౌర్జన్యకాండను తుంచేసేందుకు హైడ్రా ప్రత్యేకంగా టీంలను ఏర్పాటు చేసుకుని రంగంలోకి దూసుకెళ్తున్నది. పైగా సర్కార్ పెద్దలు కూడా చెరువులు ఆక్రమించిన వారి వివరాలు నిర్భయంగా ఇవ్వాలని సూచించడంతో హైడ్రాకు కూడా పనికాస్త తేలికే అవుతున్నది. జంగ నగరాల్లో హైడ్రా వణుకు మాత్రం ప్రతి కబ్జాదారుడిలో స్పష్టంగా కనిపిస్తున్నది.

# పార్టీ మారితే పదవి రద్దు చేయాలి

- ఎమ్మెల్యేలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి
- కాంగ్రెస్ తో ఐక్యత ఉన్నా సమస్యలపై పోరాటం
- హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చొద్దు
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**జనపదం, హనుమకొండ:** ఒక పార్టీ నుండి గెలిచి మరో పార్టీలోకి మారే ఎమ్మెల్యేల పదవిని తక్షణమే రద్దు చేసే విధానం రావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే చట్టంలో ఉన్న లొసుగులతో అనర్హత విషయం ఏళ్ల తరబడి నానుతున్నదని, పార్టీ మారితే వెంటనే పదవి రద్దు చేసే విధానం రావాలన్నారు. అలాగే నియోజకవర్గ ప్రజలను మోసం చేసినందుకు క్రిమినల్ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ అస్థిత్వ పోరాటం చేస్తున్నదని, పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపుల వల్ల గతంలో నష్ట పోయినందున కాంగ్రెస్ పార్టీ కూడా వాటిని ప్రోత్సాహించవద్దన్నారు. ఇటీవల అసెంబ్లీలో సరైన విధంగా చర్చలు జరగడం లేదని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పరం వాగ్వాదానికే సమయం సరిపోతున్నదని అన్నారు. రెండు పార్టీలు నిర్మాణ పద్దతులలో మాట్లాడకుండా గందరగోళం సృష్టించి సమయం వృథా చేస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత కారణంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని సకాలంలో నెరవేర్చే దిశగా సాగాలన్నారు. దరాబాద్ లో హైడ్రా పేరుతో సామాన్యుల ఇండ్లు కూలగొట్టడం సరికాదని, దశాబ్దాల నుండి నివసిస్తున్న వారికి అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, హైడ్రా వలన పేదలకు నష్టం జరుగకుండా చూడాలని కోరారు.

## వాస్తవం కంటే ఊహలెక్కువున్నాయ్..

- ఎన్ కన్వెన్షన్ నిర్మించిన స్థలం పట్ట భూమి..
- ఒక్క సెంట్ భూమి కూడా ఆక్రమించలే..
- న్యాయస్థానం తీర్పునకు కట్టుబడి ఉంటా
- నటుడు అక్కినేని నాగార్జున



**జనపదం, హైదరాబాద్:** ఎన్ కన్వెన్షన్‌కు సంబంధించి వస్తున్న వార్తల్లో వాస్తవాల కంటే ఊహాగానాలే ఎక్కువగా వినిపిస్తున్నాయని నటుడు అక్కినేని నాగార్జున ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఎన్ కన్వెన్షన్‌ను నిర్మించిన స్థలం పట్టా కలిగిన డాక్యుమెంటెడ్ భూమి అని స్పష్టం చేశారు. ఒక్క సెంట్ భూమి కూడా ఆక్రమించింది కాదని తెలిపారు. తుమ్మిడికుంట చెరువు ఆక్రమణకు గురి కాలేదని స్పెషల్ కోర్టు, ఏపీ లాండ్ గ్రాబింగ్ యాక్ట్ 24 ఫిబ్రవరి 2014న ఒక ఆర్డర్ ద్వారా జడ్జిమెంట్ ఇవ్వడం జరిగిందని నాగార్జున వివరించారు. ప్రస్తుతం నిర్మాణం చట్టబద్ధతపై నిర్ణయాధికారం కోసం హైకోర్టుని ఆశ్రయించామని, న్యాయస్థానం తీర్పునకు తాను కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. అప్పటి వరకు ఊహాగానాలు, ఎలాంటి పుకార్లు, అవాస్తవాలు నమ్మవద్దని సవినయంగా అభ్యర్థిస్తున్నానని అభిమానులు, శ్రేయోభిలాషులకు సూచించారు.




## యువత సాధికారతే లక్ష్యం

- బ్రహ్మా కుమారీస్ సంస్థ ఆశయాలకు దగ్గరగా ప్రభుత్వ విధానాలు
- సీఎం రేవంత్ రెడ్డి
- ఘనంగాబ్రహ్మా కుమారీస్ - శాంతి సరోవరం 20వ వార్షికోత్సవ వేడుక

**జనపదం, హైదరాబాద్:** యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని స్థాపించామని, ప్రముఖ పారిశ్రామికవేత్తల సారథ్యంలో ఈ యూనివర్సిటీ నడుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని బ్రహ్మా కుమారీస్ – శాంతి సరోవరం 20వ వార్షికోత్సవ వేడుకలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. కార్యక్రమానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు ఇతర ప్రజాప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈసందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ యాంత్రికంగా మారిన ఆధునిక మానవ జీవితంలో శాంతి, సమాధానాలు తప్పనిసరి అవసరాలని అన్నారు. సమాజాన్ని శాంతియుత మార్గంలో నడిపించడంలో బ్రహ్మా కుమారీస్ సంస్థ ఆశయాలకు దగ్గరగా తెలంగాణ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని తెలిపారు. డ్రగ్స్ వంటి మహమ్మారుల నుంచి యువతను కాపాడి, వారికి సాధికారత నేర్పడంలోనూ బ్రహ్మా కుమారీస్ మార్గాన్ని తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తోందని చెప్పారు. మౌంట్ అబూ (రాజస్థాన్) తర్వాత హైదరాబాద్ లో బ్రహ్మా కుమారీల శాంతి సరోవర్ ఉండటం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. శాంతి సరోవరం లీజ్ పొడిగింపుతో సహా అన్ని విషయాల్లో బ్రహ్మా కుమారీలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. మౌంట్ అబూలో జరగబోయే బ్రహ్మా కుమారీల గ్లోబల్ సదస్సులో పాల్గొంటానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.



## తెలంగాణపై బాబు ఫోకస్

- పాత కమిటీలు రద్దు.. త్వరలోనే కొత్త కమిటీలు..
- యువరక్తానికే ప్రాధాన్యం.. 15 రోజులకోసారి వస్తా..
- పార్టీని రాష్ట్రంలో బలోపేతం చేస్తా..
- ఎన్టీఆర్ భవన్ లో ఏపీ సీఎం చంద్రబాబు

**జనపదం, హైదరాబాద్:** తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పునర్వైభవం తీసుకొచ్చేందుకు తహతహలాడుతున్నారు. ఇందులో భాగంగానే ఇటీవల ఒకసారి హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. త్వరలోనే టీటీడీపీకి కొత్త అధ్యక్షుడిని ప్రకటిస్తామని తెలుగు తమ్ముళ్లకు చంద్రబాబు హామీ ఇచ్చారు. తాజాగా మరోసారి హైదరాబాద్‌కు వచ్చిన చంద్రబాబు.. ఆదివారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో టీటీడీపీ నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతానికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పటివరకు ఉన్న అన్ని కమిటీలను రద్దు చేశారు. త్వరలోనే కొత్త కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పార్టీలో యువ రక్తాన్ని ప్రోత్సహించాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా తాను ప్రతీ 15 రోజులకు ఒకసారి తెలంగాణకు వస్తానని చెప్పారు. రానున్న రోజుల్లో పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని సూచించారు. తాను తెలంగాణ ప్రజలందరినీ కలవడానికి వచ్చానని.. తెలుగు ప్రజలు తనను గత 45 ఏళ్లుగా ఆశీర్వదిస్తూ వస్తున్నారని చెప్పారు. టీడీపీని బలోపేతం చేశారని.. అందుకు తగ్గట్లే పార్టీ నిరంతరం ప్రజలకు సేవ చేస్తోందని వివరించారు.

## రూటే సపరేట్..



(మొదటిపేజీ తరువాయి) భాస్కర్ ప్రధాన అనుచరుడిగా పేరున్న కార్పొరేటర్ నే కటకటాల్లోకి నెట్టి తానేంటో ఘంటాప్రథంగా చూపించారు. అధికార పార్టీకి చెందిన బడా నాయకులు కూడా ముక్కున వేలేసుకునేలా తన పనితీరుతో శభాష్ అనిపించుకుని పేద ప్రజలకు భరోసా నింపారు. ఒక నిబద్ధతతో కూడిన పోలీసు అధికారికి పాలాభిషేకాలు జరిపే సంప్రదాయానికి వరంగల్ ప్రజలు శ్రీకారం చుట్టారంటే రంగనాథ్ వృత్తి నిబద్ధత ఎంతటితో తెలుసుకోవచ్చు. అలాంటి అధికారికే సీఎం రేవంత్ సరైన టాస్క్ ఇచ్చి గో ఎహెడ్ అనడంతో ఇక హైదరాబాద్ తనకు తానే మురుస్తున్నది.

### కేవలం 25 రోజుల్లో..

బాధ్యతలు అప్పగించిన 25 రోజుల్లోనే రంగనాథ్ సారథ్యంలోని హైడ్రా టీం 20 కట్టడాలను కూల్చేసింది. దిగ్గజ ప్రముఖులకు చెందిన వారి నుంచి సుమారు 44 ఎకరాల స్థలాన్ని కాపాడింది. నగరంలో చెరువులకు కళ తప్పిన పరిస్థితి నుంచి మురిసేలా మార్చే యత్నంలో రంగనాథ్ పనితీరు అద్భుతమని స్వయంగా ప్రభుత్వ పెద్దలతో పాటు పలువురు ఇతర ప్రముఖులు కూడా కీర్తించడం ఆయన కర్తవ్య నిబద్ధతకు నిదర్శనం. కాగా, హైడ్రా నిర్మాణంతో ప్రత్యేక టీం కూర్పునకు సీఎం అనుమతి ఇవ్వడంతో రంగనాథ్ ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు. ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్, సపరేట్ ఆఫీస్ సెటప్ ను ఏర్పాటు చేసుకుని పనులు నిర్వర్తిస్తున్నారు. సంప్రదించాల్సిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేరాఫ్ గా ఓ ప్రాంతం ఉండేలా ఏర్పాట్లు చేశారు.

# క్రీడలకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ

- గచ్చిబౌలిని స్పోర్ట్స్ విలేజ్‌గా తీర్చిదిద్దుతాం
- వచ్చే ఏడాది నుంచే స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభం
- ఒలింపిక్స్‌లో అత్యధిక మెడల్స్ సాధించేలా కార్యాచరణ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఘనంగా హైదరాబాద్ మారథాన్ 2024 ముగింపు వేడుక



**జనపదం, హైదరాబాద్ :** దేశంలోనే క్రీడలకు కేరాఫ్ అడ్రస్ గా తెలంగాణను తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ ముగింపు వేడుకలో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియం లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో కలిసి మారథాన్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మారథాన్ నిర్వాహకులను, స్పాన్సర్లను రేవంత్ రెడ్డి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గచ్చిబౌలిని స్పోర్ట్స్ విలేజ్‌గా తీర్చిదిద్దుతామని రేవంత్‌రెడ్డి తెలిపారు. క్రీడలను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో అడుగు ముందుకు వేస్తోందని తెలిపారు. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లు ఎక్కువ పతకాలు సాధించేలా కృషి చేస్తామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభిస్తామని వెల్లడించారు. క్రీడా కార్యక్రమాలకే గచ్చిబౌలి స్పోర్ట్స్ విలేజ్‌ను వినియోగిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. క్రీడల్లో ఆదర్శంగా నిలబడాల్సిన హైదరాబాద్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆ స్థాయికి చేరుకోలేకపోయింది. క్రీడలను ప్రోత్సహించేందుకు మా ప్రభుత్వం ఒక్కో అడుగు ముందుకు వేస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ యువతను క్రీడలవైపు మళ్లించేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఉద్ఘాటించారు. అంతర్జాతీయ స్థాయి కోచ్‌లను తీసుకువచ్చి క్రీడలకు శిక్షణ అందిస్తామని వివరించారు. 2036 ఒలింపిక్స్ నిర్వహణ అవకాశం ఇండియాకు దక్కితే గనుక హైదరాబాద్‌ను ప్రధాన వేదికగా ఉంచేలా ప్రయత్నాలు చేస్తున్నామని, ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని కూడా అభ్యర్థించినట్లు వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. రాబోయే ఖేలో ఇండియా యువ క్రీడల నిర్వహణకు తెలంగాణకు అవకాశం ఇవ్వాలని కేంద్ర మంత్రిని కలిసి కోరిన విషయాన్ని రేవంత్ రెడ్డి ఈసందర్భంగా వివరించారు. దేశంలో ఏ క్రీడలు జరిగినా తెలంగాణలో హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతర్జాతీయ ఖ్యాతి గడించాల్సిన సందర్భాల్లో గత ప్రభుత్వాల ఫోకస్ తప్పడం వల్లే ఈ దేశానికే క్రీడల్లో ఆదర్శంగా నిలబడాల్సిన హైదరాబాద్ నగరం ఆ ప్రాధాన్యత నుంచి పక్కకు జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. క్రీడలకు మళ్లీ పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. 2028 ఒలంపిక్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక మెడల్స్ సాధించాలన్న లక్ష్యంతో కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీకి దక్షిణ కొరియా స్పోర్ట్స్ వర్సిటీ సహకారం తీసుకుంటున్నట్లు చెప్పారు. హైదరాబాద్ లోని స్టేడియాలను ఒలింపిక్స్ స్థాయికి అప్ గ్రేడ్ చేస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని క్రీడాప్రాంగణాల్లో సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు.




## సామాన్యులను ఇబ్బంది పెడితే ఊరుకోం..

- అక్రమ నిర్మాణాలైతేనే కూల్చండి..
- ప్రభుత్వం పూడ్చిన చెరువుల లెక్క తేల్చాలి
- ఎంపీ ఈటల రాజేందర్

**జనపదం, బ్యూరో:** హైదరాబాద్ తో అక్రమంగా కట్టుకున్న పెద్దల కట్టడాలు కూల్చడం సంతోషమే, కానీ సామాన్యులను ఇబ్బంది పెడితే మాత్రం చూస్తూ ఊరుకోమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. సర్కారు, కమిషన్ నిబంధనల మేరకు నడుచుకుంటూ పనిచేసుకుపోవాలే తప్ప హీరో లాగా ఫోజులు కొట్టే పద్ధతి మంచిది కాదని హితవు చెప్పారు. 1956 లో రాష్ట్రం ఏర్పడితే 40 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ పాలిచిందని, ఆ కాలంలో చెరువుల చుట్టూ ఉన్న పట్టా భూముల్లో కట్టుకున్న పేదల ఇల్లు కూలుస్తమని అంటున్నరని, దీంతో సాహెబ్ నగర్, సరూర్ నగర్, ఫాక్స్ సాగర్ లో ఇళ్లు కట్టుకున్న ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని వాపోయారు. ఇలా సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం కరెక్టేనా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు . గతంలో పర్మిషన్ ఇచ్చిన అధికారులు కూడా మీవారే అని మర్చిపోకన్నా రు. కేసీఆర్ అధికారంలోకి వచ్చినప్పుడు కూడా అయ్యప్ప సొసైటీలో భూములను కూ ల్చే ప్రయత్నం చేసి మళ్లీ తోక ముడిచారని, ఆ తరువాత ఏం జరిగిందో చూశా మ న్నారు. .ప్రజల సమస్యలను పరిష్కరించే నమ్మకం లేక, వాటి మీద చర్చించే వెసులుబాటు లేక ప్రజల్ని డైవర్ట్ చేయడానికి హైడ్రాను ముందు పెట్టారని విమర్శించారు. త ప్పకుండా ప్రజలు దీనిపై ఆలోచన చేస్తున్నారని, దమ్మంటే ప్రభుత్వమే పూడ్చిన చెరు వుల మీద చర్యలు తీసుకోవాలన్నారు. బతకమ్మ కుంటను పూడ్చింది ప్రభుత్వం కాదా అని ప్రశ్నించిన ఈటల ప్రభుత్వం పూడ్చివేసిన చెరువుల లెక్క తేల్చాలని డిమాండ్ చేశారు.

## కాల్పుల కలకలం..

- అమెరికాలో తెలుగు వైద్యుడిపై దుండగుల దాడి..
- కాల్పుల్లో అక్కడికక్కడే డాక్టర్ మృతి..
- ఎస్వీలో విద్యనభ్యసించిన రమేష్ బాబు..
- ఘటనతో స్వగ్రామంలో విషాదం..



**జనపదం, క్రైం:** అమెరికాలో ఓ తెలుగు వైద్యుడు దుండగుల కాల్పులకు బలి అయ్యాడు. శుక్రవారం సాయంత్రం అనుమానాస్పద స్థితిలో మరణించినట్లు ఆయన సన్నిహితులు వెల్లడించారు. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం మేనకూరుకు చెందిన పేరెంశెట్టి రమేశ్‌బాబు దుండగుల కాల్పుల్లో స్పాట్‌లోనే మృతి చెందారు. అసలు ఈ ఘటన ఎలా జరిగిందో తెలియలేదని ఆయన స్నేహితులు వెల్లడించారు. ఈ ఘటనపై అక్కడి అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, వైద్యుడు రమేశ్‌బాబు అమెరికాలో పలు చోట్ల ఆస్పత్రులు నిర్మించి ఎందరికో ఉపాధి కల్పించడమే కాక పలు రకాలుగా సేవలందించారు. టస్కలూసా ప్రాంతంలో ప్రముఖ వైద్యుడిగా పేరు తెచ్చుకున్న రమేశ్‌బాబు సేవలకు గుర్తింపుగా అక్కడి వీధికి ఆయన పేరు కూడా పెట్టారు. భారత్ నుంచి అమెరికా వెళ్లే రాజకీయ ప్రముఖులకు ఆయన ఇంట్లో ఆతిథ్యం ఇచ్చేవారు.

### ఎస్వీ కాలేజీలో వైద్య విద్య..

రమేశ్‌బాబు తిరుపతి ఎస్వీ కళాశాలలో వైద్య విద్యను అభ్యసించారు. జమైకాలో ఎమ్మెస్ పూర్తి చేసిన అనంతరం అమెరికాలోనే స్థిరపడ్డారు. ఆయన భార్య కూడా డాక్టరే. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబం మొత్తం అమెరికాలోనే స్థిరపడ్డారు. కరోనా సమయంలో రమేశ్‌బాబు విశేష సేవలందించి పలు పురస్కారాలను సైతం అందుకున్నారు. రమేశ్‌బాబు తాను చదువుకున్న ఉన్నత పాఠశాలకు గతంలో రూ.14 లక్షల విరాళం అందించారు. అలాగే, స్వగ్రామంలో సాయిబాబా మందిర నిర్మాణానికి రూ.20 లక్షలు ఇచ్చారు. ఈ నెల 15న నాయుడుపేటలోని బంధువుల వివాహ వేడుకలో ఆయన పాల్గొన్నారు. ఇంతలోనే ఆయన మరణించారన్న వార్తతో స్వగ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఆయన తల్లి, తమ్ముడు తిరుపతిలో, సోదరి నాయుడుపేటలో నివాసం ఉంటున్నారు. వీరంతా అమెరికా వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

## వైద్యం ఆలస్యం.. మృత శిశువు జననం..

- నల్లగొండ ఆస్పత్రిలో మరో దారుణం..
- గతంలో కుర్చీలో డెలివరీపై ప్రభుత్వ సీరియస్..
- వైద్యులకు, సిబ్బందికి సంజాయిషీ నోటీసు
- మూకుమ్మడి సెలవుల్లో వైద్యులు
- వెరసి మరో దారుణ ఘటన..



**జనపదం, నల్లగొండ:** నల్లగొండ ప్రభుత్వ దవాఖానలో మరో దారుణ ఘటన చోటు చేసుకుంది. కుర్చీలో కూర్చొని డెలివరీ అయిన గర్భిణి ఘటన మరువక ముందే మరో విషాద కర సంఘటన వెలుగు చూసింది. అప్పుడే పుట్టిన శిశువు మృతి చెందడం కలకలం రేపింది. మూకుమ్మడి సెలవుల్లో వైద్యులు ఉండడం, సరైన సమయంలో వైద్యం అందక గర్భిణి మృత శిశువుకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే.. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఇటీవల కుర్చీపైనే మహిళ డెలివరీ సంఘటనపై కలెక్టర్ డ్యూటీ డాక్టర్‌కు, నర్సులకు సంజాయిషీ నోటీసు ఇచ్చారు. దీంతో మనస్థాపం చెందిన డాక్టర్లు, నర్సులు విధులకు దూరంగా ఉండి నిరసన తెలుపుతూ మూకుమ్మడి సెలవుల్లో ఉన్నారు. షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ విధులకు గైర్హాజరు కావడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మాడ్గులపల్లి మండలం, గ్యారకుంట పాలెంకు చెందిన గర్భిణి చెరుకుపల్లి శ్రీలత శనివారం అర్ధరాత్రి డెలివరీ కోసం ఆసుపత్రికి వచ్చి నిండుగర్భంతో నానా అవస్థలు పడింది. చివరకు హాస్పిటల్ నుండి బయట ఆసుపత్రికి వెళ్లాలని చూస్తే అక్కడి డ్యూటీ చేస్తున్న ఒక డాక్టర్ ఆమెతో మాట్లాడి..లోపలికి తీసుకెళ్లి పరీక్షలు చేసింది. కడుపులో శిశువు హార్ట్ బీట్ తగ్గుతోందని, వెంటనే సిజేరియన్ చేయగా అప్పటికే మృతశిశువు జన్మించింది. అయితే సకాలంలో సిజేరియన్ చేస్తే శిశువు బతికేదని, వైద్యం అందడంలో ఆలస్యం కావడంతోనే మృతశిశువు జన్మించిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ మూర్తి మాట్లాడుతూ.. ఆసుపత్రిలో మూకుమ్మడిగా వైద్యులు సెలవులు పెట్టి విధులకు హాజరు కాని విషయం వాస్తవనని అన్నారు. అక్కడే డ్యూటీలో ఉన్న డాక్టర్ సదరు గర్భిణి అనారోగ్యంతో జ్వరంతో బాధపడుతుందని గ్రహించి వెంటనే పరీక్ష చేయగా శిశువు హార్ట్ పల్స్ రేటు పడిపోతోందని గుర్తించిందని తెలిపారు. అప్పటికే పరిస్థితి విషమించిందని అన్నారు.



## ఆయాయే మోదీజీ..

- పాకిస్తాన్ రావాలని ప్రధానికి ఆహ్వానం..
- సీహెచ్ జీ సదస్సుకు పిలుపు..
- అక్టోబర్ 15, 16 తేదీల్లో సమావేశం

**జనపదం, ఢిల్లీ:** భారత్ పాకిస్తాన్ మధ్య ప్రస్తుతం.. తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. కొన్నేళ్ల నుంచి రెండు దేశాలు.. ఒకరిపై ఒకరు అంతర్జాతీయ వేదికలపై మాటల పేల్చుకుంటూనే ఉన్నాయి. తాజాగా పాకిస్తాన్ భారత ప్రధాని నరేంద్ర మోడీని.. తమ దేశానికి ఆహ్వానించడం గమనార్హం. ఈ ఏడాది షాంఘై సహకార సంస్థకు సంబంధించి కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్ – సీహెచ్‌జీ సమావేశానికి పాకిస్తాన్ ఆతిథ్యం ఇస్తోంది. రష్యా, చైనా నేతృత్వంలోని ఈ కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్‌లో భారత్, పాకిస్తాన్ సభ్య దేశాలుగా ఉన్నాయి. ఇది ప్రాంతీయ భద్రత, మధ్య ఆసియా దేశాలతో సహకారం వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉంటుంది. ప్రస్తుతం సీహెచ్‌జీకి అధ్యక్షత వహిస్తున్న పాక్.. అక్టోబర్ 15, 16వ తేదీల్లో దేశాధినేతల శిఖరాగ్ర సదస్సును ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలోనే ఈ సమావేశానికి హాజరు కావాలని ప్రధాని మోడీకి పాక్ విజ్ఞప్తి చేసింది. మోడీతో పాటు ఇతర దేశాల నేతలను పాక్ ఆహ్వానించింది. అయితే ఈ సదస్సు గత ఏడాది ఉజ్బెకిస్థాన్‌లోని సమర్కండ్ నగరంలో నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా అగ్రదేశాల అధినేతలు అందరూ హాజరయ్యారు. అయితే పాక్‌తో సమస్యాత్మక సంబంధాల నేపథ్యంలో ఇస్లామాబాద్ వెళ్లడానికి నరేంద్ర మోడీ సిద్ధంగా లేరని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రధాని మోడీ పాకిస్తాన్‌కు వెళ్లకుండా గతంలో లాగే భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌ను అక్కడికి పంపించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లో జరుగుతున్న వరుస ఉగ్రదాడుల నేపథ్యంలో మన విదేశాంగ మంత్రికి పాకిస్తాన్‌లో భద్రత కల్పించడంపైనా నిఘా వర్గాలు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో జై శంకర్ అయినా పర్యటిస్తారా అనేది అనుమానంగా ఉంది. గతేడాది బిష్కెక్‌లో జరిగిన సీహెచ్‌జీ సమావేశంలో జైశంకర్ పాల్గొన్నారు. పాకిస్తాన్‌లో చివరిసారిగా 2015లో అప్పటి భారత విదేశాంగమంత్రి సుష్మా స్వరాజ్ పర్యటించారు.

# స్కామేంది స్కీమేంది?

**(మొదటిపేజీ తరువాయి)** కేటీఆర్ కోరారు. ఈ వ్యవహారం బయటకు రాగానే వాల్మీకి కార్పొరేషన్ అకౌంట్స్ సూపరింటెండెంట్ సూసైడ్ చేసుకోవటం మరింత అనుమానాలకు తావిస్తోందన్నారు. వీ6 పేరుతో ఉన్నబిజినెస్ సంస్థ కు రూ. 4.5 కోట్లు బదిలీ చేసినట్లు వార్తలు వస్తున్నాయని, అ సలు ఆ సంస్థ యాజమాని ఎవరో ప్రజల ముందుంచాలన్నారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఈ డబ్బే తమ ఎన్నికల కోసం వాడినట్లుందని కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు.

### అడ్డుకుంటున్నదెవరు.?

వాల్మీకి స్కామ్ వ్యవహారంలో హైదరాబాద్ లో సెట్, సీఐడీ, ఈడీ దాడులు నిర్వహించినప్పటికీ ఆ సమాచారం మీడియాలో రాకుండా అడ్డుకున్నదెవరని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సహా కీలకమైన కాంగ్రెస్ నేతలు కొంతమంది మీడియాను మేనేజ్ చేసినప్పటికీ మరో నాలుగైదురోజుల్లో అన్ని విషయాలు బయటకొస్తాయని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో కొన్ని బార్లు, బంగారు దుకాణాల నుంచి భారీగా నగదు విత్ డ్రా చేసినట్లు సమాచారం ఉందని, ఆ బార్లు, బంగారం దుకాణాలను నడుపుతున్నెదవరు? వారికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న సంబంధం ఏమిటని కేటీఆర్ ప్రశ్నించారు.

### రాహుల్ గాంధీ స్పందించాలి

పార్లమెంట్ లో అవినీతి పై పెద్ద ఎత్తున మాట్లాడే రాహుల్ గాంధీ వాల్మీకి స్కామ్ లో ఎందుకు మౌనంగా ఉన్నారని కేటీఆర్ మండిపడ్డారు. అంటే సొంత పార్టీ నేతలు అవినీతి చేస్తే మాఫీయేనా అని విమర్శించారు. వెంటనే రాహుల్ గాంధీ ఈ విషయంపై స్పందించాలని మొత్తం వ్యవహారంలో ఉన్న పెద్ద చేపల పేర్లు బయటకు రావాల్సిన అవసరముందన్నారు. కర్ణాటక సీఎం సిద్ధిరామయ్యను తొలగిస్తే...తెలంగాణ ప్రభుత్వం కూడా కూలిపోతుందని కర్ణాటక మంత్రి సతీష్ జారకిహోళి అనటం వెనుక అంతర్యం ఏంటని కేటీఆర్ నిలదీశారు. అంటే కర్ణాటక కాంగ్రెస్, తెలంగాణ కాంగ్రెస్ నేతల మధ్య పెనవేసుకున్న బంధం ఈ వాల్మీకి స్కామేనా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ స్కామ్ లో తెలంగాణ కాంగ్రెస్ నేతలున్నట్లు పెద్ద ఎత్తున ఆధారాలు కనబడుతున్నప్పటికీ ఈడీ ఎందుకు మౌనంగా ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక్కడి నేతలు కాపాడుతున్న శక్తులెవరో ప్రజల ముందుంచాలన్నారు.

# అలాంటి వారిని వదలం..

- మహిళలపై అఘాయిత్యాలపై కఠినంగా వ్యవహరిస్తాం..
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ..



**జనపదం, న్యూ ఢిల్లీ:** మహిళలపై నేరాలకు పాల్పడడం క్షమించరానిదాని, దోషులను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టమని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టంచేశారు . మహిళల గౌరవాన్ని కాపాడడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కోల్‌కతా వైద్యురాలిపై లైంగికదాడి, హత్య, బద్లాపూర్‌లో చిన్నారిపై లైంగిక దాడి దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో మహారాష్ట్రలోని జల్గావ్‌లో జరిగిన 'లఖపతి దీదీ' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారికి కఠినంగా శిక్షపడేలా చేస్తామన్నారు. ఇందుకు కఠిన చట్టాలను రూపొందించామని వెల్లడించారు. మహిళలపై అఘాయిత్యాలపై పాల్పడే వారిని ఎవరినీ వదిలిపెట్టవద్దని, జవాబుదారీగా పని చేయాలని అధికారులకు ఆదేశించారు. . మహిళలపై హింస క్షమించరాని పాపమని , దోషి ఎవరైనా వదలిపెట్టొద్దన్నారు. ప్రభుత్వం వస్తుంది., పోతుంది.. కానీ ప్రజల ప్రాణాలకి రక్షణ కల్పించాలి.. స్త్రీ గౌరవాన్ని కాపాడాలంటూ సూచించారు. మహిళలను అణచివేసే వారిని కఠినంగా శిక్షించేందుకు తమ ప్రభుత్వం చట్టాన్ని కఠినతరం చేస్తోందని మోదీ అన్నారు. మహిళలపై అఘాయిత్యాల విషయంలో ముందుగా ఫిర్యాదులు వస్తున్నాయని, సకాలంలో ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం లేదంటూ విచారణ వ్యక్తం చేశారు. విచారణ ఆలస్యంగా ప్రారంభమవుతుందని.. దీంతో కేసు పక్కదోవ పడుతుందని వాపోయారు. ఇండియన్ జ్యుడీషియల్ కోడ్ నుండి ఈ ఇబ్బందులు తొలగించారని, బాధిత మహిళలు పోలీసు స్టేషన్‌కు వెళ్లకూడదనుకుంటే, వారు ఈ–ఎఫ్ఐఆర్ దాఖలు చేయవచ్చంటూ పేర్కొన్నారు. ఈ–ఎఫ్ఐఆర్‌ను ఎవరూ తారుమారు చేయలేరని, ఇది దర్యాప్తును వేగవంతం చేస్తుందని, దోషులను శిక్షించడంలో దోహదపడుతుందని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

## ఎవర్నీ వదలం..

**(మొదటిపేజీ తరువాయి)** ప్రశ్నార్థకం కావొద్దంటే వర్తమానంలో కఠిన చర్యలు తప్పవన్నారు. భగవద్గీత స్ఫూర్తిగా శ్రీకృష్ణుడే మార్గదర్శిగా చెరువుల పరిరక్షణను ధర్మ రక్షణగా భావిస్తున్నామని పేర్కొన్నారు. శతాబ్దాల కిందటే హైదరాబాద్ ను చెరువుల నగరం(లేక్ సిటీ)గా నాటి పాలకులు అభివృద్ధి చేశారని, కోట్లాది మందికి దాహార్తిని తీర్చిన చెరువుల పరిధిలో ఇవాళ కొందరు వ్యక్తులు విలాసాల కోసం ఫామ్ హౌస్ లు కట్టి వ్యర్థజలాలను అందులోకి వదులుతున్నారని వాపోయారు.
అలాంటి చర్యల ను విస్మరిస్తే మేము ప్రజా ప్రతినిధులుగా ఉండి కూడా వ్యర్థమే అవుతుందని, అందుకే చెరువుల పరిరక్షణకు పూనుకున్నామని రేవంత్ స్పష్టం చేశారు.

### భవిష్యత్ తరాల కోసం..

కురుక్షేత్ర యుద్ధ సందర్భంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధనల స్ఫూర్తితో చెరువుల ఆక్రమణలపై కాంగ్రెస్ సర్కారు యుద్ధం చేస్తోందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే ఇది రాజకీయ కక్షల కోసం కానేకాదని, భవిష్యత్ తరాలు బాగుండాలనే సంకల్పంతో ముందుకు పోతున్నామన్నారు. హైడ్రా విషయంలో ఎవరు ఎన్ని ఒత్తిడులు తెచ్చినా పట్టించుకోమని, చెరువుల ఆక్రమణదారులు ఎంతటివారైనా వారి భరతం పడతామన్నారు. ధర్మాన్ని కాపాడాలన్న శ్రీకృష్ణుడి బోధనల స్ఫూర్తిగా తమ ప్రభుత్వం ధర్మంవైపు నిలబడుతుందని పేర్కొన్నారు.

### జీవితంలోనే అరుదైన ఛాన్స్

జీవితంలో ఎప్పుడో ఒకసారి మాత్రమే ఇలాంటి అరుదైన అవకాశం వస్తుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడం నా జన్మ సుకృతమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంక్రీట్ జంగిల్ లో ఆధ్యాత్మిక స్ఫూర్తిని అందించేందుకు ఇక్కడ హెరిటేజ్ టవర్ నిర్మించడం గొప్ప విషయమన్నారు టవర్ 430 అడుగుల ఎత్తు నిర్మితం కావడం రాష్ట్రానికేగర్వకారణమని, దీనిని 36 నుంచి 40 నెలల్లో ఈ టవర్ నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. దానిని కూడా మళ్లీ మనమే ప్రారంభించుకుంటామని, ఇది చరిత్రలో నిలిచిపోయే గొప్ప సందర్భమన్నారు. ఉస్మానియా, గాంధీ, నిమ్స్ తదితర ప్రభుత్వ ఆస్పత్రులల్లో భోజనం అందించేందుకు హరే కృష్ణ ఫౌండేషన్ సహకారం తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారు.ధర్మాన్ని కాపాడాలన్న శ్రీకృష్ణుడి బోధనల స్ఫూర్తిగా మా ప్రభుత్వం ధర్మంవైపు నిలబడుతుందని, విద్య, వైద్యం మా ప్రభుత్వ ప్రాధాన్యతలని, ఇందుకోసం ప్రభుత్వంవైపు నుంచి మీకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



## రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు రెండేళ్లలో సొంత భవనాలు

### మంత్రి పొంగులేటి

**జనపదం, హైదరాబాద్ :** అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు రెండేళ్లలో సొంత ప్రభుత్వ భవనాలను నిర్మిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. రెవెన్యూ శాఖ సమస్యలపై ఆదివారం ఎంసీహెచ్ఆర్డీలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగులతో మంత్రి పొంగులేటి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకంగా సేవలను అందించేందుకు రెవెన్యూ శాఖలో కొత్త టెక్నాలజీని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వ ఉద్యోగులందరూ నిజాయతీ, అంకిత భావంతో పని చేయాలని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. అద్దెలు, విద్యుత్ ఛార్జీలు, అద్దె వాహనాల ఛార్జీలు మొదలైన వాటికి అవసరమైన బడ్జెట్ సమస్యలను త్వరలో క్లియర్ చేస్తామని ఉద్యోగులకు హామీ ఇచ్చారు. అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాలు రెండేళ్లలో శాశ్వత ప్రభుత్వ భవనాల్లో పని చేయడం ప్రారంభిస్తాయన్నారు. ఇతర రాష్ట్రాల్లోని రిజిస్ట్రేషన్ శాఖల్లో ఉన్న బెస్ట్ ప్రాక్టీసులను మన రాష్ట్రంలో కూడా పాటించేలా అధ్యయనం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# ఊరిని ముంచెత్తిన ఫిరంగి నాలా..

- జన్వాడ గ్రామస్తులు ఆందోళన
- హైడ్రా కమిషనర్ దృష్టి సారించాలని కోరుతున్న జనం





**జనపదం, రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలానికి ఫిరంగి నాలా శాపంలా మారింది. ఈ కాలువ ద్వారా చెరువుల్లోకి చేరాల్సిన వరద నీరు దానికి అడ్డంగా నిర్మాణాలు చేపట్టడంతో గ్రామాలను ముంచెత్తుతోంది. దీంతో ఇండ్లల్లోకి నీరు చేరి ఇబ్బందులు తప్పడం లేదని జన్వాడ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రియల్టర్లు చేసిన దుర్మార్గపు పనులకు చాలా ఇబ్బందులు పడుతున్నామని, నాలాకు అడ్డంగా ఉన్న నిర్మాణాలను తొలగించాల్సిన అధికారులు కాసులకు కక్కుర్తి పడి బిల్డర్లకు వంత పాడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టి సారించాలని వారు వేడుకుంటున్నారు . కాగా, రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జన్వాడ గ్రామంలోని పలు కాలనీల్లోకి వర్షపు నీరు చేరుతోంది. అయితే, వర్షపు నీటితో పాటు ఫిరంగి నాలా లోని మురుగునీరు కూడా ఇళ్లలోకి చేరుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోతోందని, రియల్టర్లకు వారు వత్తాసు పలికి గ్రామానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈవిషయమై కమిషనర్ రంగనాథ్ సార్ దృష్టి సారించాలని, జన్వాడ గ్రామస్తులకు న్యాయంచేయాలని కోరుతున్నారు. అలాగే రెవెన్యూ, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ సంయుక్తంగా గ్రామంలో ఫిరంగినాలా సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

# నా పని తేలిక చేసేవాడివి..

## నువ్వొక అల్టిమేట్ జాట్

### ధావన్ తో అనుబంధాన్ని పంచుకున్న రోహిత్

**జనపదం, స్పోర్ట్స్:** అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన శిఖర్ ధావన్ భారత్‌కు ఆడిన గొప్ప ఓపెనర్లలో ఒకడు. మైదానంలో తను హుషారుతనంతో సహచరులను నవ్వించే గబ్బర్ అంటే అందరికీ అభిమానమే. అందుకనే అతడి రిటైర్మెంట్ ప్రకటన రాగానే అంతా తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు. తాజాగా భారత కెప్టెన్ రోహిత్ శర్మ వెటరన్ ధావన్‌తో తన ప్రత్యేక బంధాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించాడు. 'గదులు పంచుకోవడంతో పాటు మైదానంలో జీవితకాల జ్ఞాపకాలను పంచుకున్నాం. అవతలి ఎండ్‌లో ఉండి నువ్వు నా పనిని ప్రతిసారి తేలిక చేసేవాడివి. నువ్వొక అల్టిమేట్ జాట్' అని హిట్‌మ్యాన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు.

### రెండో ఓపెనింగ్ జోడీ

ఐసీసీ టోర్నీల హీరోగా పేరు తెచ్చుకున్న ధావన్ టీమిండియాకు దొరికిన ఓ బెటర్ బ్యాట్స్ మన్. తన దూకుడైన ఆటతో గబ్బర్ విధ్వంసక ఇన్నింగ్స్‌లు ఆడుతూ ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేవాడు. అందుకే భారత జట్టుకు ఆడిన అత్యుత్తమ ఓపెనర్లలో ఒకడిగా ధావన్ పేరు సంపాదించాడు. రోహిత్ శర్మతో కలిసి ఈ లెఫ్ట్ హ్యాండర్ 2013 నుంచి 2022 వరకూ ఇన్నింగ్స్ ఆరంభించాడు. వీళ్లిద్దరూ 115 ఇన్నింగ్స్‌లో 5,148 పరుగులు సాధించారు. దాంతో, టీమిండియా తరఫున అత్యధిక రన్స్ చేసిన రెండో ఓపెనింగ్ జోడీగా రికార్డు నెలకొల్పారు. లెజెండరీ ఆటగాళ్లు సచిన్ టెండూల్కర్, సౌరభ్ గంగూలీలు వీళ్లకంటే ముందున్నారు.





# చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్

## పాకిస్థాన్‌పై టెస్టులో తొలివిజయం

**జనపదం, స్పోర్ట్స్:** బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. నజ్ముల్ హుసేన్ శాంటో సేన పాకిస్థాన్ పై టెస్టుల్లో తొలి విజయం నమోదు చేసింది. ఆద్యంతం ఉత్కంఠ రేపిన రావల్పిండి టెస్టులో బంగ్లా 10 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ముష్ఫికర్ రహీమ్(191) సూపర్ సెంచరీకి.. మెహిదీ హసన్ మిరాజ్(77, 4/21) ఆల్‌రౌండ్ షో తోడవ్వడంతో పాకిస్థాన్‌కు ఓటమి తప్పలేదు. మొదటి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ కొట్టిన పాక్ రెండో ఇన్నింగ్స్‌లో 140 రన్స్‌కే కుప్పకూలింది. స్వల్ప లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేధించిన పర్యాటక జట్టు పాకిస్థాన్ గడ్డపై మరే జట్టుకు సాధ్యంకాని రికార్డును సొంతం చేసుకుంది. ఒకదశలో డ్రా దిశగా సాగిన రావల్పిండి టెస్టులో బంగ్లాదేశ్ అసమాన పోరాటం కనబరిచింది. బ్యాటింగ్‌లో దుమ్మురేపిన బంగ్లా.. అనంతరం పాకిస్థాన్ బ్యాటర్లకు కళ్లెం వేసింది. దీంతో, డ్రా చేసుకునే అవకాశం ఉన్నాసరే పాక్ ఆటగాళ్లు కనీస పోరాటం చేయలేకపోవడంతో బంగ్లాకు చిరస్మరణీయ విజయం సాధ్యమైంది.

### రిజ్వాన్, షకీల్ శతకాల మోత..

తొలి ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్ బ్యాటర్లు బంగ్లా బౌలర్లను ఉతికేశారు. మహ్మద్ రిజ్వాన్(171), సాద్ షకీల్(141)లు సెంచరీలతో చెలరేగడంతో పాకిస్థాన్ 448/6 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. అయితే.. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన బంగ్లా బ్యాటర్లు పట్టుదలగా ఆడారు. ఓపెనర్ షాద్మన్ ఇస్లాం(93), మొమినుల్ హక్(50) హాఫ్ సెంచరీలతో పునాది వేయగా.. సీనియర్ ఆటగాడు ముష్ఫికర్ రహీం(191: 341 బంతుల్లో 22 ఫోర్లు, ఒక సిక్సర్) శతకంతో విజృంభించాడు. లిట్టన్ దాస్(56), మెహిదీ హసన్ మిరాజ్(77)లతో కలిసి రహీమ్ కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. దీంతో, నాలుగోరోజు బంగ్లా 565 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టు బ్యాటర్లు తేలిపోయారు. రిజ్వాన్ ఒక్కడే అర్ధ శతకంతో పోరాడినా మిగతావాళ్ల నుంచి సహకారం అందలేదు. మెహిదీ హసన్ మిరాజ్(4/21), షకీబుల్ హసన్(3/44)లు చెలరేగడంతో పాక్ 146 పరుగులకే ఆలౌటయ్యింది. ఆ తర్వాత స్వల్ప లక్ష్యాన్ని బంగ్లా దేశ్ అలవోకగా ఛేధించింది. ఓపెనర్లు జకీర్ హసన్(15 నాటౌట్), షద్మాన్ ఇస్లాం(9)లు మెరుపు బ్యాటింగ్‌తో బంగ్లాకు చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారు.

# శ్రీలంకపై ఇంగ్లండ్ విజయం..

## బాల్ మార్చడం వల్లే ఓటమి అంటూ కామెంట్స్

**జనపదం, బ్యూరో:** శ్రీలంకతో జరిగిన తొలి టెస్టులో ఇంగ్లండ్ ఐదు వికెట్ల తేడాతో గెలుపొందింది. మూడు టెస్టుల సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. అయితే, ఈ టెస్టు సందర్భంగా జరిగిన ఓ వివాదం ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అందువల్లే తమ జట్టు ఓడిపోయిందని శ్రీలంక అభిమానులు సోషల్ మీడియా వేదికగా కామెంట్లు చేస్తున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 358 పరుగులు చేయగా, శ్రీలంక 236 పరుగులు చేసింది. అనంతరం 122 పరుగుల తేడాతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన లంకకు పెద్ద ఎదురు దెబ్బే తగిలింది. 95 పరుగులకే నాలుగు వికెట్లను కోల్పోయింది. ఆ సమయంలో శ్రీలక సీనియర్ బ్యాటర్ ఏంజెలో మాథ్యూస్ (65), కుశాల్ మెండిస్ (113) ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. శ్రీలంకను 24 పరుగుల ఆధిక్యంలోకి తీసుకొచ్చారు. దాదాపు 25 ఓవర్ల పాటు ఇంగ్లండ్ బౌలర్ల కాచుకున్నారు. అయితే, స్కోరు 146/4 ఉన్నప్పుడు ఇంగ్లండ్ కొత్త బంతిని తీసుకుంది. అంతకుముందు ఉన్న బాల్ షైనింగ్ మాత్రమే పోయిందని, అయినా బంతిని మార్చినట్లు విమర్శలు వచ్చాయి. కొత్త బంతిని తీసుకున్న కాసేపటికే మాథ్యూస్ ఔటయ్యాడు. 78 పరుగులతో మంచి ఊపు మీదున్న మాథ్యూస్ పెవిలియన్‌కు చేరడం వల్ల శ్రీలంక కాస్త ఇబ్బంది పడింది. దీంతో తమ జట్టు ఓడిపోయేందుకు కొత్త బంతే కారణమైందని శ్రీలంక అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.



# సర్ఫర్ల సంచలనం

**జనపదం, స్పోర్ట్స్:** భారత సర్ఫర్లు సంచలనం సృష్టించారు. తొలిసారి ఆసియా క్రీడల బెర్త్ కైవసం చేసుకున్నారు. యువకెరటం కిశోర్ కుమార్ అద్భుత ప్రదర్శనతో భారత పురుషుల, మహిళల జట్లు 2026లో జరుగబోయే ఆసియా క్రీడలకు అర్హత సాధించాయి. మాల్దీవ్స్ వేదికగా జరిగిన ఆసియా సర్ఫింగ్ చాంపియన్‌షిప్స్ అండర్ -18 విభాగంలో కిశోర్ అదరగొట్టాడు. హీట్ 2లో మూడో స్థానంలో నిలిచి కీలక పాయింట్లు సంపాదించి టీమ్‌కు ఆసియా క్రీడల బెర్త్ ఖరారు చేశాడు. 'సర్ఫర్ల ప్రదర్శనకు ధన్యవాదాలు. ఆసియా గేమ్స్ 2026 అర్హతకు అవసరమైన ర్యాంకింగ్ పాయింట్లను భారత పురుషుల, మహిళల జట్లు సాధించాయి' అంటూ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, సాయ్ ఆదివారం 'ఎక్స్' వేదికగా పోస్ట్ పెట్టింది. అయితే.. కిశోర్ ఫైనల్ అవకాశం కోల్పోయినా మూడో ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. హీట్ 2లో అతడు 8.26 పాయింట్లు సాధించడం వల్ల భారత పురుషుల, మహిళల సర్ఫింగ్ జట్లు ఆసియా క్రీడలకు క్వాలిఫై అయ్యాయి. ఈ పోటీల్లో జపాన్‌కు చెందిన తారో తకయ్ 14.50 పాయింట్లతో అగ్రస్థానం దక్కించుకున్నాడు. చైనా సర్ఫర్ చెంగ్‌జెంగ్ వాంగ్ 10.0 పాయింట్లో రెండో స్థానం సాధించాడు. రెండేండ్ల తర్వాత జరుగబోయే ఈ ఆసియా క్రీడలకు జపాన్లోని ఐచి నగొయ నగరం ఆతిథ్యం ఇవ్వనుంది.



# 35- చిన్న కథ కాదు

**కేరళకుట్టి నివేదా థామస్** నటిస్తున్న తాజా ప్రాజెక్ట్ చిత్రం 35- చిన్న కథ కాదు. ప్రియదర్శి, విశ్వదేవ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి నందకిశోర్ (డెబ్యూ డైరెక్టర్) దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం ఆగస్టు 15న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కావాల్సి ఉండగా.. ఎవరూ ఊహించని విధంగా వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. తాజాగా సినిమా కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ఈ మూవీని సెప్టెంబర్ 6న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ రిలీజ్ చేసిన పోస్టర్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. ఈ మూవీలో నివేదా థామస్ సరస్వతి పాత్రలో నటిస్తోంది. మేకర్స్ ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే సరస్వతి పాత్రకు సంబంధించిన గ్లింప్స్ షేర్ చేయగా.. నివేదా థామస్ సంప్రదాయక చీరకట్టులో తెలుగుదనం ఉట్టిపడే గృహిణిగా కనిపిస్తోంది. విలువే




లేని సున్నా పక్కన ఒకటి వేస్తే పది.. 9 కన్నా పెద్దదని ఎట్లా చెప్తరు.. అంటూ టీజర్‌లో నివేదా థామస్ అడిగే చిలిపి ప్రశ్నతో మొదలవుతూ ఫన్నీ ఎలిమెంట్స్‌తో సరదాగా సాగుతూ సినిమాపై అంచనాలు పెంచుతోంది. తిరుపతి బ్యాక్‌డ్రాప్‌లో ఓ గ్రామంలోని చిన్న కుటుంబం చుట్టూ తిరిగే కథాంశంతో రాబోతున్నట్టు టీజర్ ద్వారా క్లారిటీ ఇచ్చారు.



## తలైవాను కలిసిన మేఘా ఆకాశ్

నితిన్ నటించిన లై సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన మేఘా ఆకాశ్ ఇటీవలే తన ప్రియుడు సాయి విష్ణుతో నిశ్చితార్థం చేసుకుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ షేర్ చేసిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. కాగా మేఘా ఆకాశ్-సాయి విష్ణు రీసెంట్‌గా తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్‌ను చెన్నైలోని ఆయన నివాసంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. తమ పెండ్లికి రావాల్సిందిగా కోరుతూ తలైవాకు ఆహ్వానం అందజేశారు. ఆరేండ్లుగా ప్రేమలో ఉన్న మేఘా ఆకాశ్-సాయి విష్ణు.. లవ్ లైఫ్ నుంచి వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టబోతుండటంతో కోస్టార్లు, ఇండస్ట్రీ ప్రముఖులు, సన్నిహితులు, ఫాలోవర్లు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. మేఘా ఆకాశ్ ప్రస్తుతం వికటకవి, సహకుటుంబం సినిమాల్లో నటిస్తోంది.

# ఓటీటీలోకి ముంజ్యా

బాలీవుడ్ నటి శార్వారీ వాఘ్, అజయ్ వర్మ ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం 'ముంజ్యా'. ఆదిత్య చోప్రా ఫిల్మ్స్ యూనివర్స్ రూపొందించిన స్పై యూనివర్స్‌లో భాగంగా వచ్చిన ఈ చిత్రం హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి రూ.100 కోట్ల కలెక్షన్లు సాధించడమే కాకుండా మంచి సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. ఇక ఈ సినిమాకు ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.



# సారంగపాణి జాతకం

**నటుడు, కమెడియన్ ప్రియదర్శి** వరుస సినిమాలు చేస్తున్నాడు. చివరిసారిగా డార్లింగ్ చిత్రంలో కనిపించాడు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చింది. అయితే ఆదివారం తన పుట్టిన రోజు సందర్భంగా, తన నెక్స్ట మూవీకి సంబందించిన టైటిల్ ను ప్రకటించాడు. 'సారంగపాణి జాతకం' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ ను మేకర్స్ ఖరారు చేశారు. అయితే టైటిల్ తో పాటుగా, ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా విడుదల చేశారు. పోస్టర్ మాత్రం చాలా ఆసక్తికరంగా ఉంది. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రూప కొడువాయూర్ కథానాయికగా నటిస్తోంది. సీనియర్ నటుడు కే. నరేష్, తనికెళ్ల భరణి, అవసరాల శ్రీనివాస్, వెన్నెల కిషోర్, వైవా హర్ష, శివన్నారాయణ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నాడు.



# సెగలు.. హొయలు

మత్తెక్కించే అందాలతో మాయ చేస్తోంది సందీప ధార్. ఈ హాట్ బ్యూటీ ఒక వైపు సినిమాలు మరోవైపు వెబ్ సిరీస్‌లలో నటిస్తూ ఫుల్ బిజీగా గడుపుతోంది. ఫోటో షూట్‌లో హాట్ హాట్‌గా ఫోజులిస్తూ కుర్రకారును టెంప్ట్ చేస్తుంది. తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన పిక్స్ వైరల్ అవుతున్నాయి. ఈ భామ అందాలకు అభిమానులు ఫిదా అవుతున్నారు.

# గరుడ ఫిక్స్





సూపర్ స్టార్ మహేష్ బాబు అలాగే దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి కాంబినేషన్ లో మూవీ వస్తున్న విషయం తెలిసిందే. రాజమౌళి గ్లోబల్ ఫేమ్ తెచ్చుకోక ముందే గ్లోబల్ లెవెల్ బడ్జెట్ తో అనుకున్న ఈ సినిమాపై ఇప్పుడిప్పుడే మరిన్ని ఆసక్తికర నిజాలు బయటకి వినిపిస్తున్నాయి. అలా ఈ భారీ సినిమా ఇప్పుడు కాదు ఎప్పుడో మహేష్ తో అనుకున్న సినిమా అని టాక్ ఓ రేంజ్ లో వినిపిస్తుండగా ఇప్పుడు ఈ క్రేజీ ప్రాజెక్ట్ టైటిల్ పై స్ట్రాంగ్ బజ్ వినిపిస్తుంది. రాజమౌళి అప్పట్లో అనుకున్న సెన్సేషనల్ ప్రాజెక్ట్ "గరుడ" గానే ఈ సినిమా రాబోతుందని, టైటిల్ కూడా ఏ మార్పు లేదని అదే టైటిల్ తో అనౌన్స్ చేస్తారని ఇప్పుడు స్ట్రాంగ్ బజ్ వినిపిస్తుంది. ఈ రూమర్స్ ప్రకారమే ఈ చిత్రం 2028 లో రిలీజ్ అని అంటున్నారు.

Printed and Published Mallika. On behalf of Sri Krishna Vande Jagadgurum Publications, Published at Banjara Hills Road , Erramazill 6-3-562-14, Hyderabad - Telangana 500082.
Printing at Colour Graphics, 2-6-652/12, Amberpet Musarambagh Road ,Hyderabad, 500013 Telangana. Editor Sramik (Responsible for selection of News under the PRB act )
Reg no APTEL / 2012/46581, Phone Number 9849290606, Email ID : janapadham0606@gmail.com